# మత్తు పదార్థాలతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

- ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్
- విద్యార్థులకు డ్రగ్ నిర్మూలనపై అవగాహన

ఎదులాపురం, జూన్ 24: విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితం నాశనం చేసుకోవద్దని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. డ్రగ్ నిర్మూలనకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కాన్వెంట్ స్కూల్లో అవగాహన కల్పించారు. అనంతరం యాంటీ డ్రగ్ సెల్ఫీ పాయింట్ వద్ద విద్యార్థితో కలిసి ఫొటో దిగారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, మత్తు కోసం తల్లి మెడలోని పుస్తెల తాగు లాక్కెళ్లిన ఘటనలు ఉన్నాయని, మత్తులోనే నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. చుట్టుపక్కల ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగించినా, విక్రయించినా సమాచారాన్ని వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, రోజ్, డీఎస్పీ జీవన్‌రెడ్డి, సీఐలు కరుణకర్‌రావు, ప్రణాయ్ కుమార్ తదితరులున్నారు. అలాగే పట్టణంలోని ఖానాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డ్రగ్ నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ సీఐ సునీల్ గంజాయి వల్ల కలిగే నష్టాలు వివరించారు. ఇక్కడ పాఠశాల హెచ్ఎం సంతోష్, కాంప్లెక్స్ హెచ్ఎం లచ్చిరాం, ఉపాధ్యాయులు విలాస్ గౌడ్, కొమ్మవార్ శీతల్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్‌సెల్ఫీ పాయింట్ వద్ద విద్యార్థినితో కలిసి ఫోటో దిగుతున్న ఎస్పీ

మొక్కలు నాటి నీరుపోస్తున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

## డ్రగ్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, జూన్ 24: ఆదిలాబాద్‌ను డ్రగ్‌రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. యాంటీ డ్రగ్ వీక్, వన మహోత్సవంలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్లో అధికారులు ఫొటోలు దిగారు. జూన్ 26 ఇంటర్నేషనల్ డ్రగ్ డేను పురస్కరించుకొని జూన్ మిషన్ పరివర్తన్‌తో పాటు వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటామని కలెక్టర్ తెలిపారు. డ్రగ్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, శిక్షణ కలెక్టర్ సలోని ఛబ్ర, డీఎఫ్‌వో ప్రశాంత్ భాజీరావ్ పాటిల్, జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, డీఎంహెచ్‌వో నరేందర్రాథోడ్, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, డీడబ్ల్యూవో మిల్క తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఏఆర్ హెడ్‌క్వార్టర్‌లో ఎస్పీ మొక్కలు నాటారు. ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఇక్కడ ఏఎస్పీ సురేందర్ రావు, డీఎస్పీ జీవన్ రెడ్డి సీఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలున్నారు.

## బాలికకు వాట్సాప్ కాల్ చేస్తూ బ్లాక్ మెయిల్

- యువకుడికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

ఎదులాపురం, జూన్ 24 : బాలికకు వాట్సాప్ కాల్‌చేస్తూ బ్లాక్ మెయిల్‌కు పాల్పడిన యువకుడికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు రూ.4వేలు జరిమానా విధిస్తూ అదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ పీ శివరామ్ ప్రసాద్ తీర్పు వెలువరించారని లైజన్ ఆఫీసర్ జీ పండరి తెలిపారు. తీర్పుకు సంబంధించిన వివరాలు ఆయన వెల్లడించారు. బేల గ్రామానికి చెందిన బాలిక మొబైల్ ఫోన్‌కు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సాగర్ శరత్(20) వాట్సాప్ కాల్ చేశాడు. ఫోన్ చేసిన కాల్స్ స్క్రీన్ షాట్ తీసి అమ్మాయికి వాట్సాప్ చేస్తూ బ్లాక్‌మెయిల్ చేశాడు. 15 ఏప్రిల్ 2023న వచ్చిన ఫిర్యాదుపై అప్పటి ఎస్ఐ బీ కృష్ణ కుమార్ ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశారు. విచారణ జరిపి చార్జి షీట్ దాఖలు చేయగా, లైజన్ ఆఫీసర్ జీ పండరి, కోర్టు డ్యూటీ పోలీస్ అధికారి జాదవ్ శ్రీనివాస్ పది మంది సాక్షులను కోర్టులో హాజరు పరిచారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బీ ప్రవీణ్‌కుమార్ నేరాన్ని రుజువు చేయించగా అదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ పీ శివరామ్ ప్రసాద్ తీర్పును వెలువరించారు. నిందితుడికి శిక్ష పడడంలో పోలీసు యంత్రాంగం సాక్షులను ప్రవేశ పెట్టడంలో, కేసు విచారణ చేయడంలో, కృషి చేసిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా అభినందించారు.

## రాజ్‌పుత్ సంఘ నూతన కార్యవర్గం

నిర్మల్ అర్బన్, జూన్ 24 : నిర్మల్ పట్టణం గాజుల్‌పేట్ రాజ్‌పుత్ సంఘ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘ గౌరవాధ్యక్షుడిగా లక్ష్మణ్ సింగ్, అధ్యక్షుడిగా గజానంద్ సింగ్, ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా రాకేశ్ సింగ్, కోశాధికారిగా ఠాకూర్ భరత్‌సింగ్, సహాయ కార్యదర్శిగా పింటూ సింగ్ ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఘనంగా సన్మానించారు.

## బాలుడి అదృశ్యంపై కేసు

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 24: సోన్ మండలం మాదాపూర్ గ్రామంలో బాలుడు అదృశ్యమయ్యాడని హెడ్ కానిస్టేబుల్ శంకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు, సోన్ మండలం మాదాపూర్‌కు చెందిన నక్క రమేశ్ (15) ఈ నెల 17న రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని బాలుడు తప్పి పోయినట్లు తెలిపారు. బాలుని తల్లి ఎల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 24: వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ సమక్షంలో జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, వనమహోత్సవ కార్యక్రమంలో లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 69.55 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిశోర్‌కుమార్, డీఎఎఫ్‌వో నాగినిభాను, ఆర్డీవోలు రత్నకల్యాణి, కోమల్‌రెడ్డి, జడ్పీ సీఈవో గోవింద్, డీపీవో శ్రీనివాస్, ఇన్‌చార్జి డీఆర్డీవో నాగవర్ధన్, డీఎంహెచ్‌వో రాజేందర్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలున్నారు.

## వర్షాల కోసం ప్రత్యేక పూజలు

భీంపూర్/బోథ్/ముథోల్, జూన్ 24: వానలు కురవాలని మంగళవారం గుబిడి, కొజ్జన్‌గూడ, కరంజి(టి) రైతులు సూర్య గుట్టపై నెలకొన్న సూర్యనారాయణుడు, వరుణుడికి పూజలు చేశారు. అనంతరం నైవేద్యాలు సమర్పించారు. బోథ్ మండలం సొనాలలోరి ఆరెల్లి మైసమ్మ గుట్టపై గ్రామస్తులు పూజలు చేశారు. పాయసం వండి నైవేద్యం సమర్పించారు. ఇక్కడ గ్రామ పెద్దలున్నారు. బోథ్ మండలంలోని ధన్నూర్(బీ) గ్రామంలో మహిళలు వర్షం కోసం ప్రత్యేక పూజలు చేసి, గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. ముథోల్ మండలంలోని మున్నురుకాపు కాల్వ గల్లి సంఘం ఆధ్వర్యంలో వర్షాలు కురవాలని గ్రామ దేవత ముక్తాదేవి అమ్మవారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. అన్నప్రసాదంతోపాటు నైవేద్యాలు సమర్పించారు.

## సమస్యల పరిష్కారానికే పైలట్ ప్రజావాణి

తాంసి, జూన్ 24 : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మండలంలో పైలట్ ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణిలో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలి

లక్ష్మణచాంద, జూన్ 24 : అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో నాగమణి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పీచర అంగన్వాడీ కేంద్రాలు పరిశీలించారు. చిన్నారులు, పోషకులతో కలిసి మొక్కలు నాటారు. ఇక్కడ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యవతి, అంగన్వాడీ టీచర్లు, పోషకులున్నారు.

## దేశాలపై పెత్తనం కోసమే అమెరికా దాడులు

ఎదులాపురం, జూన్ 24: ప్రపంచ దేశాలపై పెత్తనం కోసం అమెరికా ఇరాన్‌పై దాడులు చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశ్ ఆరోపించారు. మంగళవారం వామపక్షాల ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదుట నిరసన తెలిపి అమెరికా దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో వామపక్షాల నాయకులు బండి దత్తాత్రి, వెంకటనారాయణ, చిన్నన్న, స్వామి, సురేందర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 24: ఇరాన్‌పై అమెరికా దాడిని నిరసిస్తూ మంగళవారం నిర్మల్‌లో వామపక్షాల ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అమెరికా తన ఆయుధ వ్యాపారంలో భాగంగా యుద్ధాలను ప్రోత్సహిస్తూ ప్రపంచ దేశాలను, ప్రజలను దోపిడీ చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి విలాస్, సీపీఎం జిల్లా నాయకులు ఫసియొద్దీన్, మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కే రాజన్న, న్యూడెమాక్రసీ జిల్లా కార్యదర్శి జే రాజు, నాయకులు పోశెట్టి, ఎస్ఎన్ రెడ్డి, బక్కన్న, కే లక్ష్మి, రమేశ్, మహమూద్‌బీ, వెంకటేశ్ తదితరులున్నారు.

## అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

అప్పరవి(ఫైల్)

ఇచ్చోడ(సిరికొండ), జూన్ 24 : సిరికొండ మండల కేంద్రంలో అప్పుల బాధతో ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబీకుల కథనం ప్రకారం, సిరికొండ మండల కేంద్రానికి చెందిన దొండే అప్పరవి(40) వివిధ వ్యాపారాలు చేసి అప్పుల పాలయ్యాడు. అప్పులలెా తీర్చలోనని మనోవేదన గురై సోమవారం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు హుటాహుటిన జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. రవికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. రవి భార్య లక్ష్మిబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీసాయి తెలిపారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం

డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్‌ను సన్మానిస్తున్న వైద్యులు, సిబ్బంది

ముథోల్, జూన్, 24 : హైదరాబాద్‌లో ఇటీవల సుమన్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలో భాగంగా ముథోల్ ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్‌కుమార్ జాదవ్ బెస్ట్ డాక్టర్ అవార్డును అందుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ముథోల్ ప్రభుత్వ దవాఖాన సిబ్బంది హాస్పిటల్ సూపరింటెండెంట్, అవార్డు గ్రహీత డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్‌ను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సిబ్బంది మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ సేవలను గుర్తించి ఈ అవార్డును అందించారన్నారు. ఆయన మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఇక్కడ వైద్యులు సాయి సువర్ధన్, మల్లికార్జున్, హెడ్ నర్సులు పద్మ, సరోజ, కల్పన, రేణుక, ప్రేమలత, ఏఎన్ఎంలు అరుణ, సునీత, భీంబాయ్, స్టాఫ్ నర్సులు భూలక్ష్మీ, సాయికృష్ణ, స్పందన, టీబీ సూపర్‌వైజర్ లాలయ్య, ఆరోగ్యమిత్ర గోపి, అంబులెన్స్ డ్రైవర్ గడ్డం సుభాష్, శ్రీనివాస్, రాష్ట్ర పాల్ ఉన్నారు.

## బడీడు పిల్లలు పాఠశాలలో ఉండాలి

- చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ సతీశ్ కుమార్


బడీడు పిల్లను గురించి తల్లిదండ్రులతో మాట్లాడుతున్న చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ సతీశ్ కుమార్

ఎదులాపురం, జూన్ 24 : బడీడు పిల్లలు పనిలో కాదు పాఠశాలల్లో ఉండాలనే కలెక్టర్ ఆదేశాల మేరకు బాల కార్మికులను గుర్తిస్తున్నామని చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ సతీశ్ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని 170 కాలనీలో, న్యూ హౌసింగ్ బోర్డ్ సమీపంలో గుడిసెలు వేసుకుని ఉన్న వలస కూలీలు కుటుంబాల సర్వే నిర్వహించారు. బడీడు పిల్లలను పాఠశాలలో పంపించాలని తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. బడీడు కాలనీల్లోని సమీప ప్రభుత్వ పాఠశాలో చేర్పించారు. ఈ సందర్భంగా చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సతీశ్ కుమార్ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు బాలల పరిరక్షణ సమితి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో షూర్ ఎన్జీవో కోఆర్డినేటర్ వినోద్, చైల్డ్‌లైన్ కేస్ వర్కర్ రామకృష్ణ, అవుట్ రిచ్ వర్కర్ కృష్ణవేణి ఉన్నారు.

## లాటరీ పద్ధతిలో విద్యార్థుల ఎంపిక

నిర్మల్ అర్బన్, జూన్ 24 : జిల్లాలోని 2025-26 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో 3వ తరగతిలో 13 సీట్లు, 5వ తరగతిలో 6 సీట్లు, 8వ తరగతిలో 6 సీట్లకు లాటరీ పద్ధతిన ప్రవేశాలు కల్పించినట్లు ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా తెలిపారు. ఈ ఎంపికలో డీటీడీవో అంబాజీ, నిర్మల్ ఆశ్రమ పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ ఎఫ్‌డీవోగా రేవంత్ చంద్ర

ఖానాపూర్ టౌన్, జూన్ 24 : ఖానాపూర్ ఫారెస్ట్ డివిజన్ అధికారిగా రేవంత్ చంద్ర ఐఎఫ్ఎస్ మంగళవారం ఎఫ్‌డీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు కూడా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అయన సూచించారు. అటవీశాఖ అధికారులు అయనను కలిసి అభినందించారు.

## ఖానాపూర్‌లోనే స్కూల్ నిర్మించాలి

ఖానాపూర్ టౌన్, జూన్ 24 : ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఖానాపూర్‌లోనే నిర్మించాలని జేఏసీ సభ్యులు మంగళవారం తహసీల్దార్ సుజాతకు వినతిపత్రం సమర్పించారు. స్కూల్ నిర్మాణానికి ఖానాపూర్‌లో స్థలం లేదని ఎమ్మెల్యే అనడం సరికాదన్నారు. కడెం, ఖానాపూర్, దస్తురాబాద్, పెంబి మండలాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాజకీయాలను పక్కన పెట్టి స్కూల్‌ను ఖానాపూర్‌లో నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో సాగి లక్ష్మణరావు, ఆకుల శ్రీనివాస్, బీసీ రాజన్న, కాశవేణి ప్రణయ్, తోట సుమిత్, గౌరికర్ రాజు తదితరులున్నారు.

## యువత మత్తుకు బానిస కావద్దు

- నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల

విద్యార్థులతో కలిసి మొక్క నాటుతున్న ఎస్పీ జానకీ షర్మిల, పోలీసులు

బాసర, జూన్ 24 : యువత మత్తుకు బానిస కావద్దని నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల అన్నారు. మంగళవారం మండల కేంద్రం బాసరలోని ట్రిపుల్ ఐటీలో సే నోటు డ్రగ్ అనే కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యువత మత్తులో పడి తమ జీవితాలను చిత్తు చేసుకుంటుందన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మత్తు పదార్థాలను వాడితే కలిగే అనర్థాలపై ఏఎస్పీ అవినాశ్ కుమార్ వివరించారు. ఇక్కడ సీఐ, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

ఉట్నూర్ రూరల్, జూన్ 24 : మండలం కేంద్రంలోని ప్రభుత్వ వెనుకబడిన బాలికల వసతి గృహంలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వసతి గృహ సంక్షేమాధికారి శిరీష మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్, డిగ్రీ, ఒకేషనల్ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి గలవారుకుల, ఆదాయ, ఆధార్, బోనఫైడ్, బ్యాంకు ఖాతా, రెండు పాస్ పోర్ట్ ఫొటోలతో సంప్రదించాలని కోరారు. వివరాలకు 9381629216 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
I,Thota Janardhan Rajam (Old Name) R/o.H.No.21-312/3, Thirumalagiri Colony, Mancherial Village, Dist.Mancherial, Telangana-504208. I have changed my name to THOTA JANARDHAN S/o.THOTA RAJAM (New name) For all Purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

14 నమస్తే తెలంగాణ దినపత్రికకు 14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
తెలంగాణ ప్రజల పక్షన నిలుస్తూ, ప్రజల గుండెల్లో నిలచిన నమస్తే తెలంగాణకు 14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
కేంద్రే ఆకాష్ మండల వ్యవసాయశాఖ అధికారి నార్నూర్ మండలం
జాటోతు యాకన్న గాదిగూడ మండల వ్యవసాయ అధికారి
ఉమ్మడి వ్యవసాయ శాఖ ఎఈవోలు - నార్నూర్

14 నమస్తే తెలంగాణ దినపత్రికకు 14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
తెలంగాణ ఉద్యమ సమయంలో ఆవిర్భావించి రాష్ట్ర సాధనలో తనవంతు పాత్ర పోషించి అనతి కాలంలోనే పాఠకుల ఆదరణ పొంది 14వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నమస్తే తెలంగాణ దినపత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు...
రాథోడ్ కృష్ణారావు ప్రభుత్వ ఉపాధ్యాయులు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు, నార్నూర్

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

పెంబి, జూన్ 24: మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ ఫథకంలో జరిగిన అవకతవకలపై మంగళవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. డీఆర్డీవో పీడీ నాగవర్ధన్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనుల్లో మండలంలో జరిగిన అవకతవకలను సామాజీక తనిఖీ బృదం సభ్యులు నివేదికలు చదివి వినిపించారు. రాయదారి గ్రామంలో రూ.2.43 లక్షలతో గ్రావెల్ రోడ్డు వేయకున్నా రోడ్డు వేసినట్లు బిల్లు చెలించారని నివేదించారు. దీనిపై రాయదారి గ్రామానికి చెందిన పలువురు రోడ్డు వేశారని వర్షాలకు కోట్టుకు పోయిందని వెల్లడించారు. దీనిపై సామాజీక తనిఖీ బృందానికి, ప్రజలకు స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. ఆయా గ్రామాల్లో 70,80 శాతం హరితహారం మొక్కలు చనిపోయినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాకాంత్, సామాజీక తనిఖీ బృదం సభ్యులు, ఉపాధిహామీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం

ఎదులాపురం, జూన్ 24 : ఎంఎస్ నీట్ అకాడమీలో ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులను మంగళవారం ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. మెడికల్ ఉచిత సీట్లు పొందిన ఈ విద్యార్థులు, ఆదిలాబాద్ జిల్లాకు గర్వకారణామని కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిలాల్, రఫీ, తబా పాల్గొన్నారు.

## గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం

మురికి కాల్వల్లో దోమల మందు పిచికారి చేస్తున్న ముక్రా(కే) మాజీ సర్పంచ్ గాడ్గె మీనాక్షి

ఇచ్చోడ, జూన్ 24 : మండలంలోని ఆయా గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. గ్రామ పంచాయతీలకు నిధులు రాక, ట్రాక్టర్లకు డీజిల్ లేక, మల్టీపర్పస్ వర్కర్లకు 3 నెలల నుంచి జీతాలు లేక గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడ పడితే అక్కడ చెత్త కుప్పలు దర్శనిమిస్తున్నాయి. మంగళవారం వర్షాకాలంలో వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని ముక్రా(కే) మాజీ సర్పంచ్ గాడ్గె మీనాక్షి గ్రామంలో తిరుగుతూ దోమల మందు పిచికారీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో గ్రామాల్లో ట్రాక్టర్‌లు డీజిల్ లేక గ్రామాల్లో చెత్త ఎక్కడికక్కడే దర్శనం ఇస్తున్నాయన్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మత్తు పదార్థాలపై అవగాహన

తలమడుగు/ దిలావర్‌పూర్/ తాంసి/ కుంటాల/ లక్ష్మణచాంద/ దస్తురాబాద్/ భైంసా, జూన్ 24 : జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో మంగళవారం విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ఫరిమానాలపై పోలీసులు అవగాహన కల్పించారు. పలుచోట్ల విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో సీఐలు, ఎస్ఐలు ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

## ఫీజుల దోపిడీని అరికట్టాలి

ఎదులాపురం, జూన్ 24: జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా, విద్యా ప్రమాణాలు పాటించకుండా విద్యా వ్యాపారానికి పాల్పడుతున్న ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని టీజీవీపీ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ కొట్టూరి ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలో డొనేషన్ల పేరుతో ఫీజులు గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ ఆదిలాబాద్ పట్టణ కన్వీనర్ వెంకట్, బోథ్ నియోజకవర్గ కన్వీనర్ గొర్ల నరేందర్ యాదవ్, తదితరులున్నారు.

## ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయండి

బజార్‌హత్నూర్, జూన్ 24 : బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని మంగళవారం తహసీల్దార్ శ్యాంసుందర్‌కు బీఆర్ఎస్ యవజన సంఘం మండలాధ్యక్షుడు డుబ్బుల చంద్రశేఖర్ యువకులతో కలిసి వినతి పత్రం అందజేశాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని 30 గ్రామ పంచాయతీల ప్రజలు ఆధార్‌కార్డు పొందాలన్నా, మార్పులు చేర్పులు చేసుకోవాలన్నా సుదూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక్కడ రాజు, ప్రభాకర్, గణేశ్, తదితరులున్నారు.

## కళాశాల పరిసరాల్లో కూరగాయల సాగు

భైంసా, జూన్, 24 : పట్టణంలోని గోపాల్ రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సేంద్రియ పద్ధతిలో కూరగాయలను సాగు చేస్తున్నామని ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ఉపయోగపడేలా కూరగాయలను పండిస్తున్నామన్నారు. ఇక్కడ వైస్ ప్రిన్సిపల్ రఘునాథ్, పవన్, ఓంప్రకాశ్, రాజు, సంతోష్, కిషన్, కల్పన, నహేదా, సురేందర్